

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం | 10 నవంబర్ 2023 | పేజీలు: 8


## బూరుగడ్డ దేవాలయంలో ప్రత్యేక పూజలు



**హుజూర్‌నగర్, నవంబర్9,మనంన్యూస్:** మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో శుక్రవారం బహుళ ఏకాదశి ఉత్తర నక్షత్రం సహస్ర నామ ఫల పుష్పార్చన పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, ప్రసాద నివేధన కార్యక్రమం చేపట్టారు. గరిడేపల్లి మండలం కలమలచెర్వు గ్రామానికి చెందిన యడవెల్లి చంద్రశేఖర్‌రెడ్డి–కవిత దంపతుల సహకారంతో జరిగిన ఫల పుష్పార్చన పూజలు, గుండెబోయిన బాలసైదులుపార్వతి దంపతుల చే అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమలో ఆలయ ఈవో ఎంపీ. లక్ష్మణ్‌రావు, చైర్మన్ గండు సైదులు, అర్చకులు ముదుంబై హరీష్‌కుమార చార్యులు, మనోహర చార్యులు, ధర్మకర్తలు కాసాని గోపాలం, వీరస్వామి, ఆలయ సిబ్బంది గోవిందరెడ్డి, యరగాని కిరణ్, యరగాని రమేష్, ఉపేందర్, గోపాలకష్ణ భక్తులు పాల్గొన్నారు.

# జనం మెచ్చిన నేత... జగదీష్ నామినేషన్

- పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన మహిళలు, కార్యకర్తలు, అభిమానులు
- దప్పు దరువుల మధ్య మెడికల్ కళాశాల నుండి పిఎస్సార్ సెంటర్ వరకు భారీ ర్యాలీ
- బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తరుపున నామినేషన్‌ను దాఖలు చేసిన గుంటకండ్ల
- నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం
- సూర్యాపేటలో మూడవ సారి గులాబి జెండా ఎగువేస్తా: మంత్రి





**సూర్యాపేట నవంబర్ 09 మనం ప్రతినిధి:** రాష్ట్రం ఏర్పడిన తొమ్మిన్నర సంవత్సరాలలోనే ఇచ్చిన ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కేసిఆర్‌కే దక్కుతుందని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. గురువారం నామినేషన్ సందర్భంగా స్వగ్రామం నాగారం మండలం పాలెం, అర్వపల్లి యోగానంద లక్ష్మీనర్సింహస్వామి, నెమ్మికల్‌లోని దండుమైసమ్మ ఆలయం, పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయాలలో నామినే షన్ పత్రాలతో మంత్రి జగదీష్‌రెడ్డి సునీత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల నుండి వేలాది మంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు అధిక సంఖ్యలో మహిళలు దప్పు దరువుల మధ్య నృత్యాలతో ప్రధాన కూడలిమీదుగా పిఎస్సార్ సెంటర్ వరకు ర్యాలీగా చేరుకుని స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ తరుపు నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి

మిగతా 2లో...

## తెలంగాణలో కాంగ్రెస్ సునామి...






- అధికారంలోకి రాగానే 6గ్యారంటీ పథకాలు అమలు
- హుజూర్‌నగర్‌లో భారీ మెజార్టీతో గెలుస్తా
- ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హుజూర్‌నగర్,నవంబర్9, మనంన్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ 70స్థానాలకు పై చిలుకు గెలిచి సునామి సృష్టించి అధికారంలోకి వస్తుందని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.... నవంబర్ 30న తెలంగాణలో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుం దని, కాంగ్రెస్ గెలుపుని రాహుల్‌గాంధీకి కానుకగా ఇస్తామన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 50వేల పైగా మెజార్టీతో గెలుస్తానమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ, రాహుల్‌గాంధీల నాయకత్వంలో కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా 6గ్యారెంటి స్కీంలు అధికారంలో వచ్చిన మొదటి నెలలోనే అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చెక్కర వీరారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, సాముల శివారెడ్డి, యరగాని నాగన్న, ఎండీ. నిజాముద్దిన్, దొంగరి వెంకటేశ్వర్లు, గల్లా వెంకటేశ్వర్లు, ఎస్‌కే. సైదా, కౌన్సిలర్లు కస్తాల శ్రావన్ కుమార్, కోతి సంపత్‌రెడ్డి, వేముల వరలక్ష్మీ నాగరాజు, వెలిదండ సరిత వీరారెడ్డి, కారెంగుల విజయవెంక టేశ్వర్లు, అమరబోం ఐన సతీష్, వీర్లపాటి గాయత్రిభాస్కర్, యడ్ల విజయ్, కడియాల రామకష్ణ, కోలపూడి యోహాన్, కుక్కడపు మహేష్, ఎస్‌కే. ముస్తఫ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ న్యాయ సేవ దినోత్సవం

- హాజరైన జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి దీప్తి




**నల్గొండ నవంబర్ 8 (మనం న్యూస్)** జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ నల్గొండ ఆధ్వర్యంలో నల్గొండలోని ప్రభుత్వ బాలికల వెనుకబడిన తరగతుల కళాశాల విద్యార్థినుల వసతి గృహంలో జాతీయ న్యాయ సేవా దినోత్సవ సందర్భంగా చట్టాల పై అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి దీప్తి మాట్లాడుతూ 1995న అమల్లోకి వచ్చిన లీగల్ సర్వీసెస్ అథారిటీస్ యాక్ట్, 1987 ప్రారంభమైన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నవంబర్ 9న జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని జరుపుకుంటామని జాతీయ న్యాయ సేవల దినోత్సవం నాడు, రాష్ట్ర న్యాయ సేవల అధికారులచే

## నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్‌లను మర్యాద పూర్వకంగా కలిసిన కలెక్టర్, ఎస్పీ

**సూర్యాపేట నవంబర్ 09 మనం ప్రతినిధి:** శాసన సభ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం జిల్లాలోని నాలుగు నియోజవకర్గాలకు జనరల్ అబ్జర్వర్‌లను నియమి ంచారు. గురువారం జనరల్ అబ్జర్వర్‌లను కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, ఎస్పీ రాహుల్ హెగ్డేలు మర్యాధపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హుజుర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలకు డా. ఎ కౌసిగన్ ఐఎఎస్, తుంగతుర్తి, సూర్యాపేట అబ్జర్వర్‌గా బాలకిషన్ ముండా ఐఎఎస్‌లకు పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానించారు. వీరికి స్థానిక వ్యవసాయ మార్కెట్, పోలీస్ గెస్ట్ హౌస్‌ల నందు వసతి గృహాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**చెవిటి, మూగ, అంధులు ఓటు హక్కుపై ప్రత్యేక తర్ఫీదు: కలెక్టర్**



జిల్లాలో అర్హులైన చెవిటి, మూగ, అంధులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా ప్రత్యేక తర్ఫీదు ఇవ్వనున్నట్లు కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో దివ్యాంగులు, వృద్ధుల ఓటు హక్కు వినియోగం పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నాలుగు నియోజకవరా ్గలలోని ఓటర్లలైన అంధుల బ్రైయిలీ లిపి, వినికిడి లోపం ఉన్న వారికి తమ ఓటు వినియోగించుకునేందుకు ట్రైనర్లలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈసిఐ సాక్షం ద్వారా దివ్యాంగులు ఎలక్షన్ కమిషన్ అందించే సేవలు,



c m y k

## ఘనంగా జాతీయ న్యాయ సేవ దినోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

న్యాయపరమైన అవగాహన శిబిరాలు నిర్వహిస్తామన్నారు . ఉచిత న్యాయ సహాయం లభ్యత గురించి ప్రజలకు తెలియజేయడానికి లీగల్ సర్వీసెస్ అథారిటీలు అందించే వివిధ సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించబడతాయి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భరోసా సెంటర్ ఎస్.ఐ శ్రీమతి అంజలి గారు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ నేతి రఘుపతి గారు , లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ భీమర్జున్‌రెడ్డి గారు ,వి.కా.స తరంగిణి జిల్లా కార్యదర్శి శ్రీమతి యరమాధ సుజాతా రెడ్డి గారు, హాస్టల్ వార్డెన్ శ్రీమతి మంగమ్మ గారు, పారా లీగల్ వాలంటరీ భీమనపల్లి శ్రీకాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్‌లను మర్యాద పూర్వకంగా కలిసిన కలెక్టర్, ఎస్పీ

(మొదటి పేజీ తరువాయి)

పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన సేవలు పొందవచ్చునని అన్నారు.

**మొత్తం 64 నామినేషన్‌లు**

జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో గురువారం మొత్తం 64 నామినేషన్‌లను స్వీకరించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ తెలిపారు. ఈ సందర్భంగా సూర్యాపేట నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్‌లుగా ఒగ్గు వెంకన్న, బొల్ల కరుణాకర్, బండారు నాగరాజు, కొత్తపల్లి రేణుక, నర్సింహచారి, వట్టె రేణుక , బిఎస్పీ నుండి వట్టె జానయ్య, బిఆర్ఎస్ పార్టీ నుండి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుండి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, పటేల్ రమేష్‌రెడ్డి, ముశం రవికూమార్, బిజెపి నుండి సంకినేని వెంకటేశ్వర్రావు, ధర్మ సమాజ్ పార్టీ చెరకు కిరణ్, మచ్చ వీర కూమారీలు, కోదాడ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ నుండి నలమాద పద్మావతిరెడ్డి, ఇండిపెండెంట్‌లుగా సుంకర లింగారెడ్డి, వెంకటరమణ, కోటిరెడ్డి, మురళి, సుధాకర్‌రెడ్డి, సైదులు, రామకృష్ణ, ఎంసిపిఐ యు ఏపూర్‌సోమయ్య, జనసేన పార్టీ నుండి సతీష్‌రెడ్డి, సిపిఐఎం పార్టీ నుండి మట్టిపెల్లి సైదులు, ఆల్‌ఇండియా పార్వర్డ్ బ్లాక్ ఆంజనేయులు, హుజుర్‌నగర్ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ సైదిరెడ్డి, ఇండిపెండెంట్ కర్నాటి వెంకటేశ్వరెడ్డి, చికూరి లీలావతి, సంపత్‌కూమార్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా పిల్లలమర్రి లావణ్య, తులసి పార్టీ సాంబశివ, ఎంసిపిఐయు సైదమ్మ, కాంగ్రెస్ నలమాద ఉత్తమ్‌కూమార్‌రెడ్డి, ధర్మసమాజ్ పార్టీ జ్యోతి, ఆల్ ఇండియ ఫార్వర్డ్ బ్లాక్ పిల్లుట్ల రఘులు, తుంగతుర్తి నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ గాదరి కిషోర్‌కూమార్, ఇండిపెండెంట్‌లు కొండేటి మల్లయ్య, ఉడుగు సిద్ధార్థ, అరవింద్‌కూమార్, శేఖర్, బిజెపి కడియం రామచంద్రయ్య, కాంగ్రెస్ మోత్కుపల్లి నర్సింహులు, భాస్కర్, కొండెటి మల్లయ్య, బహుజన రిపబ్లిక్ సోషలిస్ట్ పార్టీ నరసింహల నుండి నామినేషన్‌లను స్వీకరించినట్లు తెలిపారు.

## నామినేషన్ దాఖలు చేసిన రాంరెడ్డి దామోదర్‌రెడ్డి



**సూర్యాపేట టౌన్ నవంబర్ 09 మనం న్యూస్‌:** సూర్యాపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి భారీ ర్యాలీతో జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయానికి చేరుకుని నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి అందజేశారు. అనంతరం మాట్లాడుతూ..... సూర్యాపేటలో గడిచిన 9సంవత్సరాల కాలంలో అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా బిఆర్ఎస్ ప్రభుత్వం మారిందని, ప్రభుత్వం అందించే ప్రతి పథకం ఆ పార్టీలోని కార్యకర్తలకు మాత్రమే లబ్ధి చేకూరుతుందని, ప్రజలు దీనిని గమనించి రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించడం ఖాయమని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తీరుతుందని అన్నారు.

# జనం మెచ్చిన నేత... జగదీష్ నామినేషన్

(మొదటి పేజీ తరువాయి)

అందజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ..... రాబోయే రోజుల్లో 4వేల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ఐటి హబ్‌ను విస్తరించామని, ఎన్నో సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాలలో వెలుగు నింపామని, 30 ఏళ్ల మురికి మూసి నీటిని తాగించిన పాపం కాంగ్రెస్ పార్టీదేనని విమర్శించారు. 24 గం. కర్నాటకలో కరెంట్ ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను విమర్శించడం సిగ్గు చేటని అన్నారు. సిఎం కేసిఆర్ సారథ్యంలో గొప్పగా కొనసాగుతున్న పరిపాలనను 3వసారికూడా అధికారం చేపడతామని జోస్యం చెప్పారు. దీనికి ఇక్కడికి తరలివచ్చిన ప్రభంజనమే కారణమని, సూర్యాపేట సెగ్మెంట్‌లో మరోసారి విజయం ఖాయమని, ప్రజలు చూపిస్తున్న ఆదరాభిమానాలే తన కు ఎల్లప్పుడు ఉంటాయని అన్నారు. 7 దశబ్దాల ప్రజాస్వామ్య పాలనలో ఇచ్చిన మ్యానిఫేస్టోను నూటికి నూరుశాతం అమలు చేసిన ఏకైక పార్టీ దేశంలోనే బిఆర్ఎస్ పార్టీ మాత్రమేనని అన్నారు. 2014, 2018లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నేరవేర్చానని అన్నారు. చెప్పకున్న మెడికల్ కాలేజ్, తీసుకువచ్చానని పేటను మెడికల్ హబ్‌గా మార్చానని అన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన పథకాలు జన జీవితాలలో వెలుగులు నింపాయన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గులాబి పార్టీకి ఎదురులేదని, 70 ఏళ్లలో జరగని పురోగతి కేవలం 6 ఏండ్లలో చేసిన చూపామని తెలిపారు. దేశమంతా ఒకపూట తింటు మరోపూట పస్తులుంటున్న తరుణంలో ప్రజలు మూడుపూటల తిండి తింటున్న ఏకైక రాష్ట్రం తెలంగాణనే అని రాష్ట్ర తలసరి ఆదాయం, విద్యుత్ వినియోగంలో దేశంలోనే నెం వన్ ఉందన్నారు. ఉమ్మడి నల్లగొండ గడ్డ కేసిఆర్ అడ్డాఅని ఖచ్చితంగా 12కు 12 స్థానాలు క్లీన్ స్వీప్‌చేసి గులాబి జెండాను ఎగువేస్తామన్నారు. రైతుబీమా తరహాలోనే 93 లక్షల కుటుంబాలకు కేసిఆర్ బీమా, రూ. 400లకే వంటగ్యాస్, రైతు బంధుపెంపు, ఆసరా పెన్షన్ రూ. 5000, దివ్యాంగులకు రూ. 6000, సౌభాగ్య లక్ష్మి, అన్నపూర్ణ పథకం ద్వారా అందరికి సన్నబియ్యం,



కేసిఆర్‌ఆరోగ్య రక్ష ద్వారా రూ. 15 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం, ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి, మహిళా పొదుపు సంఘాలకు స్వంత భవనాలు, అగ్రకులాల పేదలకు సైతం గురుకులాలు నిర్మాణం చేయడం జరుగుతుందని అన్నారు. పేటను ప్రపంచ స్థాయి పట్టణాలలో ఒకటిగా నిలబెట్టడమే తన కలని గుర్తుచేశారు. ఇదే జోష్ ఈ నెల 30 తేదివరకు కనబడితే ప్రతి పక్ష పార్టీలకు దిమ్మతిరిగేలా ఓటుతో సమాధానం చెప్పాలని మంత్రి పిలుపునిచ్చారు.

## ఆధార్ కార్డు లింక్ తప్పని సరి

**సూర్యాపేట టౌన్ నవంబర్ 09 మనం న్యూస్‌:** రైతులు తాము పండించిన పత్తిని విక్రయించేందుకు వచ్చే సమయంలోనే పంట పట్టదారు పాస్ పుస్తకంతో ఆధార్, చరవాణి సంఖ్యను లింకేజీ చేసి ఉండాలని పత్తి కొనుగోలు దారుడు గిరిష్ తెలిపారు. గురువారం భారత పత్తి సంస్థ కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియ (సిసిఐ) సూర్యాపేట లోని బాలెంల పత్తి కొనుగోలు మిల్లులో పత్తి విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా కొనుగోలు దారుడు గిరిష్ మాట్లాడుతూ..... రైతులు పత్తిని చెత్త లేకుండా చూసుకోవాలని, పూర్తిగా ఎండిన పత్తిని తీసుకుని రావాలని, సంబంధిత పట్టపాసుపుస్తకాలు, చరవాణిని వెంట తీసుకురాలని తెలిపారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఉన్న పత్తికి రూ. 7020 ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఎకరాకు 12 క్వింటాల చోప్పున పత్తిని కొనుగోలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ ఇంచార్జ్ కార్యదర్శి ఫసియోద్దిన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ దఖాలు చేసిన రమేష్‌రెడ్డి



**నామినేషన్ ధాఖల చేసిన పటేల్**

**సూర్యాపేట టౌన్ నవంబర్ 09 మనం న్యూస్‌:** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా పటేల్ రమేష్‌రెడ్డి గురువారం ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ దఖాలను తన అనుచర గణంతో కలిసి వెళ్లి ఎన్నికల అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... రాబోయే ఎన్నికలో తన గెలుపు ఖాయమని, బిఆర్ఎస్ ప్రభుత్వానికి కాలం చెల్లిందని, ప్రజలు ఆ పార్టీని నమ్మేలాలేరని, కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో, సూర్యాపేట నియోజకవర్గంలో అధికారంలోకి రావడంఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటి పథకాలు ఇప్పటికే ప్రజల్లోకి వెళ్లాయని, విజ్ఞులైన ప్రజలు తొమ్మిన్న సంవత్సరాల కాలంలో ఏమి కోల్పోయామన్నది గ్రహించాలని, గ్రామాలలో ప్రచారానికి వచ్చే గులాబి పార్టీ నాయకులపై జనం ఎదురుతిరుగుతున్న సందర్భాలు చూస్తున్నామని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో రాచరిక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని పేర్కొన్నారు.

## రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం: మంత్రి, ఎమ్మెల్యే





### -నామినేషన్ పత్రాలతో శ్రీయోగానంద లక్ష్మినర్సింహా స్వామి దేవాలయంలో పూజలు చేసిన మంత్రి, ఎమ్మెల్యే

**జాజిరెడ్డిగూడెం, నవంబర్09(మనం న్యూస్)‌:** రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. గురువారం జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మినర్సింహాస్వామి దేవాలయంలో నామినేషన్ పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్బంగా జాజిరెడి డ్గూడెం జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ ఆధ్వర్యంలో మంత్రి, ఎమ్మెల్యేలను ఘనంగా సన్మానించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. బీఆర్ఎస్‌ను ఈఎన్నికల్లో మూడోసారి గెలిపిస్తే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మినర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, పీఏసీఎస్ ఛైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, దేవాలయ ఛైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్, సర్పంచ్ బైరబోయిన సునితరామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్ వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశా ఆశీర్వధించండి





– హుజూర్‌నగర్‌ను రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతా

– ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

**హుజూర్‌నగర్,నవంబర్9, మనంన్యూస్:** హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో గత 25సంవత్సరాల కాలంలో జరగని అభివృద్ధి నాలుగున్నర సంవత్సరాల పాలన కాలంలో రూ. 4వేల కోట్ల రూపాయలతో అన్ని రంగాల్లో హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే అభ్యర్థిగా శానంపూడి సైదిరెడ్డి గురువారం తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి వేధపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వారి ఆశీర్వచనాలు పొంది క్యాంపు కార్యాలయం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా నామినేషన్ వేసేందుకు వెళ్ళారు. అమరవీరుల స్తూపం, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ... నిరంతరం ప్రజల మధ్య.. ప్రజలతోనే ఉంటూ వారి సమస్యలు తీరుస్తూ హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. ఎన్నికలప్పుడే ప్రజలు గుర్తు వచ్చే నాయకులను పట్టించుకోవద్దన్నారు. హుజూర్‌నగర్‌లో భారీ మెజార్టీతో గెలుస్తానని ప్రజల ఆశీర్వధం నాకే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా. గట్టు శ్రీకాంత్‌రెడ్డి, కాసోజు శంకరమ్మ, డా. రమణనాయక్, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీని గెలిపిస్తే అభివృద్ధి చేస్తాం



**తిరుమలగిరి, నవంబర్09(మనం న్యూస్):** బీజేపీ పార్టీ అభ్యరి కడియం రామచంద్రయ్యను గెలిపిస్తే తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం తుంగతుర్తి తహసిల్దార్ కార్యాలయంలో బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్యతో నామినేషన్ వేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడి ప్రభుత్వం తుంగతుర్తి నియోజకవర్గానికి రహదారులు, విద్యుత్తు, ఉచిత బియ్యం సరఫరా వంటి సంక్షేమ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందిస్తున్నారని చెప్పారు. కేసీఆర్, కాంగ్రెస్ పార్టీ కుటుంబ పాలన నడుస్తుందని చెప్పారు. బీజేపీ అభ్యర్థిని గెలిపిచినట్లయితే తుంగతుర్తి నియోకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి, సంకినేని రవీందర్, కడియం కళ్యాణ్, వై. దీనదయాల్, ఎం. యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పరాయి పాలనలో ఇబ్బందులు పడుతున్న ప్రజానీకం



**సూర్యాపేట టౌన్ నవంబర్ 09 మనం న్యూస్:** నియోజకవర్గంలో ఉన్న 85 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీలు పరాయిపాలనలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఒక్క శాతంకూడా లేని నాయకులు రాజకీయ పార్టీలను మభ్యపెట్టి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని స్వాతంత్ర అభ్యర్థి బోళ్ల కరుణాకర్‌ముదిరాజ్ అన్నారు. గురువారం తన నామినేషన్‌ను ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో తన అనుచరులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... సూర్యాపేట ప్రాంతంలో విద్యార్థి నాయకునిగా, ప్రజా సంఘాలతో పాటు రాజకీయ పార్టీల్లో పని చేస్తు ఇక్కడి సమస్యలను సంపూర్ణంగా అవగాహన చేసుకున్నానని,నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాలలో నెలకొన్న సమస్యల గురించి తెలుసుకుని మీ ముందుకు వస్తున్నానని, రాబోయే ఎన్నికల్లో తన గెలుపుకు సహకరించి అగ్రకులాల ఆధిపత్యానికి చరమగీతం పాడాలన్నారు. ఓటు అనే వజ్రాయుధంతో బిసి బిడ్డనైన తనను గెలిపించి శాసన సభకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘాల జెఏసీ చైర్మన్ రాంమూర్తి గౌడ్, ప్రైవేటు టీచర్స్ ఫోరం అధ్యక్షుడు సాహెబ్, పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి బోళ్ల రమేష్, ముదిరాజ్ సంఘం నాయకులు కృష్ణ, రమేష్,రాజు, రాములు తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు సీపీఐ శ్రేణులు పనిచేయాలి

– సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు




**హుజూర్‌నగర్,నవంబర్9,మనంన్యూస్:** మిత్రధర్మాన్ని పాటించి సీపీఐ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులకు పనిచేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో గురువారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... తెలంగాణలో సీపీఐ, కాంగ్రెస్ పొత్తులో భాగంగా పార్టీ అధిష్టానం మేరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని నేడు హుజూర్‌నగర్‌లో జరగనున్న కాంగ్రెస్ రోడ్డు షోలో పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఉస్తేల సృజన, ధనుంజయనాయుడు, నారాయణరెడ్డి, పోకల వెంకటేశ్వర్లు, మల్లేశ్వరి, పున్నయ్య, పాపిరెడ్డి, రమేష్, సత్యనారాయణ, కోటమ్మ, జడ శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

– వార్డుల్లో ఉత్తమ్ గెలుపుకై ఇంటింటి ప్రచారం





**హుజూర్‌నగర్,నవంబర్9,మనంన్యూస్:** పట్టణంలోనిపలు వార్డులలో, బూత్‌లలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎన్నికల హామీలు 6గ్యారెంటీ పథకాలు 100శాతం అమలు చేస్తామన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. 223బూత్‌లో ఎండీ. అజీజ్‌పాషా, ఎస్‌కే. మోయిన్, అజ్జు, చెక్కరాల లక్ష్మణ్, భాషా, నాగమణి, స్వాతి, వీరబాబు, నుర్జహాన్, 218బూత్‌లో బంటు సైదులు ఆధ్వర్యంలో, లక్కవరం గ్రామంలో చెవగాని సైదుల్‌గౌడ్ ఆధ్వర్యంలో,229బూత్‌లో కోలపూడి యోహాన్, రామకృష్ణ, దుగ్గి సైదులు, కాంతయ్య, వేముల నరేష్, 210బూత్‌లో యడ్ల విజయ్ తదితరులు ప్రచారం నిర్వహించారు.

## బీఆర్ఎస్ పార్టీతోనే భరోసా

– ఎమ్మెల్యే సైదిరెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం



**గరిడేపల్లి,నవంబర్9,మనంన్యూస్:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శుక్రవారం మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో సర్పంచ్ జోగు సరోజిని పిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీతోనే భరోసా ఉంటుందని అభివద్ది సంక్షేమం కావాలంటే కారు గుర్తుపై ఓటు వేసి సైదిరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోగు అరవింద్‌రెడ్డి, సత్యనారాయణ, నందిపాటి సైదులు, ఎంపీటీసీ రాంసైదులు, సుందరి భసవయ్య, శ్రీనివాస్, అంజి, చంద్రయ్య, వెంకటేశ్వర్లు, గోపయ్య, వెంకన్న, మల్లయ్య, రాంబాబు, ఉపేందర్, సాయి, రఫీలు పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూప మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



**తిరుమలగిరి నవంబర్ 09 మనం న్యూస్:** ఈ నెల హైదారాబాద్‌లోని ఫరేడ్ గ్రౌండ్‌లో 20 లక్షల మంది మాదిగ, ఉపకులాలతో జరిగే భారీ బహిరంగ సభకు తరలిరావాలని ఎంఎస్‌పి ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ కందుకూరి సోమన్న కోరారు. గురువారం విశ్వరూప మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.... ఎస్సీ వర్గీకరణతోనే మాదిగ మాదిగ ఉపకులాలకు సామాజిక న్యాయం జరుగుతుందని, పార్లమెంట్‌లో వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టి చట్టబద్ధత కల్పించాలని, అంతిమ పోరాటాలకు సిద్ధమై రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వేముల వెంకన్న, అబ్బాస్, సోమేష్, సజన్, ప్రభాకర్, రామకృష్ణ, తదితరులు పాల్గోన్నారు.

## అభివృద్ధి చూసి ఓటేయండి



**తిరుమలగిరి, నవంబర్09(మనం న్యూస్):** నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ఓటేయండి అని తుంగతుర్తి టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. నామినేషన్ వేశారు. ఆనంతరం తుంగతుర్తిలో ప్రచారం నిర్వహిస్తు మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు పంట పెట్టుబడికి ఎకరాకు రూ. 10వేలు, 24గంటల ఉచిత విద్యుత్ గోదావరి జలాలు తీసుకొొచ్చి అన్ని కుంటలు చెరువులు నింపి చివరి భూములకు నిరంధించి రైతుల బీడు భూములను సాగులోకి తీసుకొొచ్చామని చెప్పారు. రైతు ఏకారణం చేతనైన చనిపోయిన రూ. 5లక్షల బీమా కల్పించామని చెప్పారు. పేదింటి ఆడబిడ్డ పెళ్లి చేయడానికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ అన్ని వర్గాల ప్రజలకు పండుగలకు అందిచామని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసుతి అయితే కేసీఆర్ కిట్టు అందించి ఆడబిడ్డకు రూ. 13వేలు, మగ బిడ్డకు రూ. 12వేల అందిస్తున్నామని చెప్పారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయితే పించన్లను రూ. 3వేల నుండి రూ. 5వేల వరకు దశల వారీగా పెంచి అందిస్తామని తెలిపారు. మహిళకు రూ. 400లకు గ్యాస్ అందిస్తామని చెప్పారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి కేసీఆర్ బీమా కల్పిస్తున్నారని చెప్పారు. దళిత బంధు భారతదేశంలో ఏరాష్ట్రంలో ఇంత వరకు ఇవ్వలేదని చెప్పారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుడ్ల యుగేందర్‌రావు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కిశోర్‌కు ఎన్నికల ఖర్చులకు చిన్నారి చేయూత



**తుంగతుర్తి, నవంబర్09(మనం న్యూస్):** మండల కేంద్రంలో ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా మండల కేంద్రానికి చెందిన గునిగంటి సతోష్-సింధుజ దంపతుల కుమార్తె గునిగంటి శహన్వీ కేసీఆర్ కిట్టు కింద వచ్చిన రూ. 13116/-లను చిన్నారి ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌కు అందజేశారు. చిన్నారి చేయూతనందించడంతో ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అసమర్థ పాలనతో అభివృద్ధి శూన్యం

### - ఓటు ప్రజల చేతిలో వజ్రాయుధం...
### - ఒక్క అవకాశం ఇస్తే భువనగిరిని అభివృద్ధి చేస్తా...





**భువనగిరి, నవంబర్ 9 (మనం న్యూస్):** బిజెపి ఇంటింటి ప్రచారంలో భాగంగా గురువారం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి భువనగిరి మండలం బిఎన్ తిమ్మాపూర్ మరియు వడపర్తి గ్రామాలలో మహిళలతో ర్యాలీలో పాల్గొని బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గూడూరు నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అసమర్థత వల్ల భువనగిరి అసెంబ్లీ అభివృద్ధి చెందలేదని అన్నారు. గురువారం రోజు భువనగిరి మండలం బిఎన్ తిమ్మాపూర్, వడపర్తి, హనుమా పూర్ గ్రామలలోనీ మహిళలు భారీ ర్యాలీతో గూడూరు నారాయణ రెడ్డికి స్వాగతం పలుకగా ర్యాలీలో పాల్గొని బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గూడూరు నారాయణ రెడ్డి మాట్లాడుతూ పైళ్ళ శేఖర్ రెడ్డి అసమర్థతతో బస్వాపూర్ ముంపు గ్రామమైన తిమ్మాపుర్ గ్రామస్థులకు నష్టపరిహారం అందేలా ఎల్లప్పుడూ అండగా నిలిచి వారికి న్యాయం జరిగేలా చుస్తానని, బిఎన్ తిమ్మాపూర్ గ్రామానికి కేటాయించిన ఇళ్ళ స్థలాల విషయంలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేశానని గుర్తు చేశారు. భువనగిరి అసెంబ్లీ హైదరాబాద్ కు కూత వేటు దూరంలో ఉండి కూడా అభివృద్ధి చెందలేదంటే ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి నిర్లక్ష్య పాలననేనని, స్వంత వ్యాపారాలపై ఉన్న దృష్టి ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడంలో శేఖర్ రెడ్డి విఫలమయ్యాడనీ, ఇక్కడి ప్రాంత యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక నిరుపేదలుగా మారుతున్నారని, రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పని చేసిన శేఖర్ రెడ్డి భువనగిరికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను కట్టించలేక పోయాడని, పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందాల్సిన భువనగిరిలో ఐటీ మరియు ఇతర పరిశ్రమలు రాకపోవడం పదేళ్లుగా శేఖర్ రెడ్డి ప్రజా సమస్యలపై మౌనం వహించడమేనని అన్నారు. ఇక్కడి ప్రజలు తమ ఓటు ద్వారా ఎమ్మెల్యేగా తనకు ఒక్క అవకాశం ఇస్తే భువనగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని గూడూరు నారాయణ రెడ్డి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత భువనగిరి ప్రాంతంలో ఐటీ హబ్ ఏర్పాటు చేసి 30 వేల ఉద్యోగాలు కల్పిస్తానని, స్వంత నిధులతో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తానని అన్నారు. గూడూరు నారాయణ రెడ్డి ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేశానని గుర్తు చేశారు. నిరుద్యోగ యువతకు ఉచితంగా పోలీస్ కానిస్టేబుల్ కోచింగ్ ఇప్పించడంతో 79 మంది ఉద్యోగాలు సాధించారని అన్నారు. భువనగిరి ఖిలా పై బిజెపి జండా ఎగురవేసి రాష్ట్రంలో భువనగిరి అసెంబ్లీనీ అభివృద్ధి పథంలో ముందు వరుసలో ఉంచుతానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## 18 మంది నామినేషన్లు



**తిరుమలగిరి, నవంబర్09(మనం న్యూస్):** తుంగతుర్తి ఎస్సీ రిజర్వేషన్ అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలవడానికి తుంగతుర్తి తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం 18మంది అభ్యర్థుల నామినేషన్లు వేశారు. టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాదరికిశోర్‌కుమార్, బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్యలు నామినేషన్ వేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ప్రకటించకపోవడంతో వద్పేల్లి రవి, బాషపొంగు బాస్కర్, మందుల సామేలు, కొండేటి మల్లయ్య, అద్దంకి దయాకర్ తరపున ఆయన అనుచరులు, మోత్కుపల్లి నర్సింహులు తరుపున అనుచరులు నామినేషన్ వేశారు. సిరిపంగు అరవింద్‌కుమార్, కిరణ్‌కుమార్ సిరిపంజి నర్సింహ, ఉడుగు సిద్దార్ధ, కడియం సుహాసిని మొత్తం 18మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. రటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డి, అభ్యర్థుల నామినేషన్లను స్వీకరించారు.

## రాష్ట్రం, కేంద్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం



**జాజిరెడ్డిగూడెం, నవంబర్09(మనం న్యూస్):** రాష్ట్రం, కేంద్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. గురువారం జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మినర్సింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం తుంగతుర్తి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం రామచంద్రయ్యతో కలిసి వెళ్లి నామినేషన్ వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గ అభివద్ధి జరగాలంటే బీజేపీ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. నకిరేకల్-తానంచర్ల, సూర్యాపేట-సిద్దిపేట రెండు జాతీయ రహదారులను బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని తెలిపారు. ఈకార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం రామచంద్రయ్య, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, జిల్లా అధ్యక్షుడు బొబ్బ బాగ్యారెడ్డి, ఇస్తారపు మధుకర్, కన్వీనర్ కాపా రవికుమార్, పగిళ్ల శంకర్, కూర శంకర్, కడియం కళ్యాణ్‌చందర్, మోరపాక రాములు, బైరబోయిన నాగయ్య, జిన్న అశ్విన్,జానర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో నామినేషన్ దాఖలు చేసిన ఉత్తమ్ పద్మావతి





**కోదాడ,నవంబర్ 09మనం న్యూస్:** కోదాడ నియోజకవర్గ శాసనసభ ఎన్నికల బరిలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు,కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతి రెడ్డి తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఈ సందర్భంగా మొత్తమ్ పద్మావతి మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో చేయి గుర్తుకు ఓటేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ పాలనే కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన 6 గ్యారంటీలను తప్పకుండా నెరవేరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ సభ్యులు, హుజూర్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోదాడ మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్ రావు,పార సీతయ్య,చింటకుంట్ల లక్ష్మారెడ్డి తో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సుంకెనపల్లి నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిక



**చిట్యాల, నవంబర్ 09(మనం న్యూస్ ):** చిట్యాల మండలం సుంకెనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుండి పలువురు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆవుల ఐలయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు పంతంగి మధనాచారి ఆధ్వర్యంలో గురువారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. నకిరేకల్ ఎమ్మెల్యే, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి

## – మరో అవకాశం ఇవ్వండి... ప్రతిపక్షాల మాటలను నమ్మి మోసపోవద్దు...
## – గులాబీ దండు మధ్య ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి నామినేషన్ దాఖలు







**భువనగిరి ప్రతినిధి, నవంబర్ 9 (మనం న్యూస్):** భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి గురువారం భువనగిరి ఆర్టీవో కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా భువనగిరిలోని సాయిబాబా ఆలయం నుండి ప్రారంభమైన ర్యాలీ ఆర్ డి ఓ కార్యాలయం వరకు సాగింది. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ 9 ఏళ్లుగా పేద ప్రజల సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని, ఈ పథకాలే బి ఆర్ ఎస్ పార్టీని మరోసారి గెలిపిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అంతేగాక ఎమ్మెల్యే ఎన్నడూ లేని విధంగా ఉద్వేగ భరితంగా తన ప్రసంగాన్ని కొనసాగించారు. దళితుల అందరికీ దళిత బంధు ఇచ్చి కాపాడుకుంటామని కానీ వారి నోటికాడి బుక్కను కొట్టాలని ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని నాలుగు బండ్లు పెట్టి వాళ్లకి ఇస్తున్నారు వీళ్ళకి ఇస్తున్నారని మీకేం ఇవ్వడం లేదని ప్రచారం చేస్తూ వారి నోటికాడి బొక్కను కొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఇక ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని ఆయన కోరారు ఇప్పటికే 1100 ఇండ్లు మంజూరయ్యాయని ఇవన్నీ కూడా ఎన్నికల తరువాత పూర్తి చేసుకుంటామని ప్రతిపక్షాలు చేస్తున్న విష ప్రచారాన్ని నమ్మవద్దని ఆయన ఆవేశపూరితంగా ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు అదేవిధంగా కారు సర్కార్ అనే నినాదంతో ముచ్చటగా మూడవ సారి కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నారని ఆయన అన్నారు గత ప్రభుత్వాలు చేసింది ఏమీ లేదని మరోసారి ప్రజలు మోసం చేయడానికి మీ ముందుకు వస్తున్నారని ఇక ఎవరు కూడా ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు అంతేగాక దేశంలో ఎక్కడ లేని విధంగా తమ ప్రభుత్వం రైతుబంధు దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఈసారి అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను అమలు చేస్తామని శేఖర్ రెడ్డి అన్నారు అలాగే 400 రూపాయలకి గ్యాస్ సిలిండర్ మీద ప్రజలకు సన్న బియ్యాన్ని అందిస్తామని ఆయన అన్నారు కేసీఆర్ నాయకత్వంలో ఇప్పటికే ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని మళ్లీ అధికారం చేపట్టగానే ఇంకా గొప్ప గొప్ప పథకాలను అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే వివరించారు ఇంకా సీఎం ముఖ్యమంత్రి కేసీఆర్ అంటే ఏమనుకుంటున్నారు తెలంగాణ సాధించి గొప్ప పరిపాలనను అందిస్తున్నాడని ఇంకా మునుముందు గొప్ప పరిపాలన చేయాలి మనమంతా బాగుపడాలి అంటూ ఆయన తన ఉద్వేగ ప్రసంగంతో ప్రతిపక్షాలపై పదేపదే విరుచుకుపడ్డారు అలాగే నిత్యం తొమ్మిది ఏళ్లుగా నియోజకవర్గ ప్రజల మధ్య ఉంటూ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు ప్రజాసేవకు అంకితమైన తనకు నియోజకవర్గం ప్రజలు మరో అవకాశం ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు తన నామినేషన్ కోసం వ్యాప్తంగా వచ్చిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు శేఖర్ రెడ్డి నామినేషన్ తో బోనగిరి ప్రధాన రహదారులని గులాబీ మయంగా మారిపోయింది ర్యాలీలో పాల్గొనేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తరలివచ్చారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి, చింతల వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ కొలుపుల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్రెడ్డి, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, వలిగొండ మార్కెట్ చైర్మన్ పైల రాజా వర్ధన్ రెడ్డి, జిల్లా నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్, వలిగొండ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెంకట్ రెడ్డి, వలిగొండ ఎంపీటీసీ పలుసం రమేష్, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ పడమటి మమత నరేందర్ రెడ్డి, నాయకులు చిట్టెడి జనార్దన్ రెడ్డి, మండల నాయకులు ఐటిపాముల సత్యనారాయణ, మాదా శంకర్ గౌడ్, కాసుల కృష్ణ గౌడ్, వివిధ వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటు మనదే సీటు మనదే కలుసుంటే రాజ్యాధికారం మనదే పోస్టర్ ఆవిష్కరణ



**మనం న్యూస్ నాంపల్లి:** నాంపల్లిమండల కేంద్రము అంబేద్కర్ విగ్రహం వద్ద మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ నియోజకవర్గ అధ్యక్షులు నారపాక అంజి మాదిగ ఆధ్వర్యంలో ఓటు మనదే సీటు మనదే కలిసుంటే రాజ్యాధి కారం మనదే , ఈనెల 14న చండూరులోజరగబోయే మునుగోడు నినాదం సమావేశంవాల్పోస్టర్ఆవిష్కరణ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ మల్గయాదయ్య,మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ మునుగోడు ఇంచార్జి MSF జాతీయ నాయకులు మాట్లాడుతూ మునుగోడు ఎన్నికలలో బహుజన వాదాన్ని వినిపించడానికి పల్లె పల్లెకు మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ పనిచేస్తుందని బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ఆగ్ర పేదల ను ఏకం చేస్తూ ఆగ్రకుల పార్టీలకు దీటుగా గ్రామస్థాయి నుండి మన ఓటు మనమే తీసుకోవాలని నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నెల్లికంటి రాఘవేంద్ర యాదవ్ పన్నాల మల్లయ్య, బీఎస్పీ నాంపల్లి మండల అధ్యక్షుడు మల్లేటి మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ నియోజకవర్గ కార్యదర్శి ఆనంద్, జంపాల ఆంజనేయులు, ఉమ్మడి వెంకట్ రెడ్డి, అబ్బనగొని ఏట్టయ్య శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## భారత విప్లవోద్యమ నేత కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి కి విప్లవ జోహార్లు



**కోదాడ,నవంబర్ 09మనం న్యూస్:** స్థానిక లాల్ బంగ్లాలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి 39వ, వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం పీడిత వర్గ ప్రజల విముక్తి కోసం దీర్ఘకాలిక సాయుధ ప్రజాయుద్ధ పంథాలో సమరం నడిపిన సాహసీకుడు,భారత విప్లవోద్యమ అగ్రనాయకుడు.ప్రతిఘటన పోరాట నిర్మాత కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి అని అన్నారు.ఉన్నత కుటుంబంలో పుట్టి ఇంజనీరింగ్ చదివి ఆనాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో సాయుధ పోరాటంలో పాల్గొని కమ్యూనిస్టు పార్టీలో రివిజనిజానికి వ్యతిరేకంగా పార్లమెంటరీ పంథాను వ్యతిరేకించి ప్రజాయుద్ధ పంథా వెలుగులో ప్రజా పోరాటాలు నడిపిన వ్యక్తి అని అన్నారు.గోదావరి లోయ ప్రతిఘటన పోరాట దళపతిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అదిలాబాదు నుండి మొదలు శ్రీకాకుళం వరకు లక్షల ఎకరాల భూములు తన నాయకత్వంలో పేద ప్రజలు పంచుకున్నారని తెలియజేశారు.భారత దేశంలో విప్లవం విజయవంతానికి ప్రతిఘటన పోరాట పంథాను రూపొందించిన రూపశిల్పి కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి అని అన్నారు.ఆయన అమరత్వం చెంది 39 సంవత్సరాలు గడుస్తున్నా ఆయన రూపొందించిన మార్గం నేటికీ విప్లవకారుకులకు అనుసరనీయమే అని అన్నారు.దేశంలో రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం కోలాహలంగా ఉందన్నారు.బూర్జువా పాలకవర్గ పార్టీలు ప్రజల ఓట్ల కోసం అమలు కానీ ఆర్భాటపు అనేక హామీలను గుప్పిస్తూ,ఈ 75 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో ప్రజలను మళ్లీ మళ్లీ మోసం చేస్తూనే ఉన్నారు,ప్రజలు ఆలోచించి దోపిడీ పాలకవర్గ పార్టీలకు బుద్ధి చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి,ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి వి నరసింహారావు,రైతు కూలీ సంఘం నాయకులు అలుగుబెల్లి సత్యనారాయణ రెడ్డి,కీసర మురళి,విజయ్, కొండయ్య,మైసయ్య,రామారావు,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## వీరేశం గెలుపును కాంక్షిస్తూ బొడ్రాయి వద్ద పూజలు



**చిట్యాల,నవంబర్ 09 (మనం న్యూస్):** చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామంలోని బొడ్రాయి వద్ద ఆ గ్రామ సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న వేముల వీరేశం భారీ మెజార్టీతో గెలుపొందాలని వేడుకుంటూ 101 కొబ్బరికా యలను కొట్టారు. అనంతరం సర్పంచు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చికిలమెట్ల సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీగా నకిరేకల్ లో జరిగే నామినేషన్ కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు.

## సారు సర్కారు కారు రావడం ఖాయం

### – అత్యధిక మెజారిటీతో ప్రజలు ఆశీర్వదిస్తారు
### – ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



**మునుగోడు నవంబర్ 09(మనం న్యూస్).** మునుగోడు నియోజకవర్గం చండూరు కు నామినేషన్ వేయడానికి బయలుదేరిన ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు నాయకులు అత్యధిక సంఖ్యలో స్వాగతం పలికారు. ఆర్డీవో కార్యాలయంలో గురువారం రోజున నామినేషన్ రిటర్నింగ్ అధికారికి దాఖలాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో సారు సర్కారు కారు రావడం ఖాయం. ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో. మాజీ రాజ్యసభ సభ్యుడు రాపోలు ఆనంద భాస్కర్, కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్, పిఎసిఎస్ చైర్మన్ కోడి సుష్మ వెంకన్న, చండూరు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాట్ల వెంకన్న, రిటర్నింగ్ అధికారి దామోదర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ వేసిన భాజపా అభ్యర్థి లాలునాయక్




**చింతపల్లి నవంబర్ 9 (మనం న్యూస్):** భాజపా బలపరిచిన అభ్యర్థి కేతావత్ లాలునాయక్ బుధవారం దేవరకొండ ఆర్డిఓ కార్యాలయంలో నామినేషన్ గురువారం దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కుటుంబ పరిపాలనకు త్వరలో స్వస్తి పలకాలని కార్యకర్తలకు సూచించారు. భాజపా అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు. ఆయన వెంట బిజెపి సీనియర్ నాయకులు నక్క వెంకటేష్ యాదవ్, సమ్మిడి విజయరామ్‌రెడ్డి , దావా శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన డిసిఎస్ఓ వెంకటేశ్వర్లు

**- 125.86 కోట్ల డబ్బులు రైతుల ఖాతాల్లో జమ**



**చిట్యాల, నవంబర్ 09(మనం న్యూస్ ):** వానాకాలం 2023-24 సీజన్ కు సంబందించి చిట్యాల మండలం చిట్యాల గ్రామం పాక్స్ వట్టిమర్తి గ్రామం పాక్స్ సెంటర్లను జిల్లా పౌరసరఫరాధికారి వి.వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం 2023-24 సీజన్ లో జిల్లాలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు ఇప్పటివరకు ఈ జిల్లాలో 16126 రైతుల వద్ద నుంచి 152127ఎంటిఎస్ వరి ధాన్యం కొనుగోలు చేసినట్టు తెలిపినారు. 125.86 కోట్ల డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపినారు మరియు సెంటర్ ఇన్చార్జిలకు వర్షం వచ్చే సూచనలు ఉన్నందువలన కొనుగోలు చేసినటువంటి ధాన్యాన్ని పట్టాలు కప్పి భద్రపరచడానికి ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా రైతు సోదరులకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తెచ్చినటువంటి ధాన్యానికి వర్షం వచ్చి సమయాలలో భద్రంగా పట్టాలు కప్పుకోవాలని సూచనలు చేశారు. అదేవిధంగా కొనుగోలు చేసినట్టు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ట్యాబ్ ద్వారా ఎంట్రీ చేసేసి రైతులకు త్వరితగతిన డబ్బులు అందేలా చేయాలని తెలిపారు ఆదేశించినారు.

## కెమెరాల ఏర్పాట్లపై కేంద్ర ఎన్నికల కమిషన్ సూచనలు, సలహాలు

**భువనగిరి, నవంబర్ 9 (మనం న్యూస్):** రాష్ట్రంలో ఎన్నికల నేపథ్యంలో భాగంగా కేంద్ర ఎన్నికల కమిషన్ గురువారం నాడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఫ్లయింగ్ స్క్వాడ్స్ టీముల వాహనాలకు



ఏర్పాటు చేసిన సిసి కెమెరాల పనితీరు, వాటి పర్యవేక్షణ, అలాగే పోలింగ్ కేంద్రాలలో వెబ్ కెమెరాల ఏర్పాట్లపై తగిన సూచనలు, సలహాలు అందచేసింది. ఈ కార్యక్రమంలో ఎంసిసి నోడల్ అధికారి సునంద, ఫ్లయింగ్ స్క్వాడ్ టీముల అధికారులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలే గెలిపిస్థాయి..!

**- మేనిఫెస్టో ను అమలు చేస్తం..!**

**- బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు**

**మిర్యాలగూడ నవంబర్ 09 (మనం న్యూస్):** అన్ని వర్గాల భద్రతకు అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలే బీఆర్ఎస్ ను గెలిపిస్తాయని మిర్యాలగూడ బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు అన్నారు. మిర్యాలగూడ అసెంబ్లీ స్థానం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా గురువారం ఇక్కడి ఆర్వో ఆఫీస్ కు భారీ ర్యాలీగా చేరుకొని నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కల్ల బొల్లి మాటలు నమ్మవద్దన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో లో పొందు పరిచిన ఆసరా పెన్షన్ పెంపు, రూ.400 లకే గ్యాస్ సిలిండర్, రేషన్ దుకాణాల ద్వారా అన్నపూర్ణ పథకంలో సన్నబియ్యం పంపిణీ, పేదలకు ఇండ్ల స్థలాలు, అగ్రవర్ణ పేదలకు రెసిడెన్షియల్ స్కూళ్లు, మైనారిటీలకు ప్రత్యేక



పథకాలను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, ఎన్ బి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, చైతన్య, బిఆర్ఎస్ పట్టణ నాయకులు అన్నభీమోజు నాగార్జునచారి, పెద్ది శ్రీనివాస్ గౌడ్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**భాస్కరరావు ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి..!**

అదే విధంగా బీఆర్ఎస్ టౌన్ యూత్ జనరల్ సెక్రెటరీ సాధినేని శ్రీనివాసరావు, టౌన్ యూత్ వైస్



ప్రెసిడెంట్ ఎర్రమళ్ల దినేష్ మాట్లాడారు. పార్టీ శ్రేణులు తమ అభ్యర్థికి మద్దతుగా భారీగా తరలి వచ్చారన్నారు. మిర్యాలగూడ నియోజక వర్గాన్ని అన్ని విధాల డెవలప్ మెంట్ చేసిన బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనేనని మిర్యాలగూడ అభివృద్ధి కొనసాగింపు కు బీఆర్ఎస్ కు ఓట్లేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# దేవరకొండ ఖిల్లపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలి

**- ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్**

**చింతపల్లి నవంబర్ 9 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్ కీ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలందరూ సంపూర్ణ మద్దతు ప్రకటించి దేవరకొండ ఖీల్లపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయుటకు అందరు కృషి చేయాలని చింతపల్లి ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ అన్నారు .నల్లగొండ జిల్లా చింతపల్లి మండల పరిధిలోని గోడకొండ్ల శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలయంలో కరపత్రాలు ఏర్పాటు చేసి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...



సీఎం కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అధినేత్రి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు చేస్తే... నమ్మించి కేసీఆర్ అధికారం అడ్డుపెట్టుకొని మోసం చేయడం సరికాదన్నారు. ఎన్నికల్లో ప్రజలందరూ హస్తం గుర్తుకే ఓటు వేసి 50 వేల అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ



మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల గోవర్ధన్, ఊరే లక్ష్మణ్, గోపాల్ శ్రీకాంత్ జగదీష్ , మద్దేల కృష్ణ గౌడ్, ముడిగ మల్లేష్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు మహమ్మద్ ఖలీల్, ముగుతల మహేశ్, పాలకుర్ల రాజు గౌడ్, శివ, పడకంటి శివ, బొదాసు లింగం తదితరులు పాల్గొన్నారు. ఎంపీపీ సమక్షంలో 50 మంది యువకులు పార్టీలో చేరికలి గొడకొండ్ల గ్రామానికి చెందిన పలువురు యువకులు ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## అంబరాన్ని అంటిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి

**- నామినేషన్ వేడుక**

**- వేలాది గా తరలివచ్చిన నకిరేకల్ ప్రజానీకం**

**- కాంగ్రెస్ కంచుకోటలో నూతనోత్సవం**

**నకిరేకల్, నవంబర్ 09(మనం న్యూస్)** నకిరేకల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం నామినేషన్ ప్రక్రియ పండుగ వాతావరణం తలిపించింది. కాంగ్రెస్ క్యాడర్ నయా జోష్ తో వాడవాడల నుంచి స్వచ్ఛందంగా వేలాదిమంది యువకులు, మహిళలు, సబ్బండ వర్గాల వారు ఈ ర్యాలీలో పాల్గొనేందుకు తరలి వచ్చారు. అభిమానులు,కార్యకర్తలు తమ నాయకున్ని గెలిపించుకుంటామని నినదించారు. నామినేషన్ సందర్భంగా సాయి బాబా ఆలయం నుండి ఇందిర గాంధీ చౌరస్తా వరకు భారి ర్యాలీ నిర్వహించారు.అనంతరం నకిరేకల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మునుగోడు





కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దుబ్బాక నర్సింహారెడ్డి, దైద రవిందర్,నకిరేకల్ ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్, వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భారీ ఎత్తున హాజరయ్యారు.

## పార్థివ దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి



**మనం న్యూస్ నాంపల్లి:** నాంపల్లి మండల కేంద్రానికి చెందిన గాదపాక నరసింహ గారు ఈరోజు తెల్లవారుజామున అకస్మాత్తుగా మరణించడం జరిగింది ఇట్టి విషయాన్ని తెలుసుకున్న టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి గారు పార్థివ దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబానికి మనోధైర్యం కల్పించి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని అన్నారు ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు కర్నాటి మహాత్మా కర్ణ యాదయ్య గారు సత్తయ్య గారు బి ఆర్ఎస్ నాయకులు టిఆర్ఎస్ మండల నాయకులు రాములు రమేష్ యాదగిరి వెంకటేశ్వర్లు సైదులు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బత్తుల లక్ష్మారెడ్డి నామినేషన్ దాఖలు..!

**-రిటర్నింగ్ అధికారి ఆఫీస్ కు భారీ ర్యాలీతో చేరుకున్న వైనం..!**

**-6 కిలోమీటర్ల పాదయాత్రకు సుమారు 30 వేల మంది రాక..!**

**-ప్రధాన రోడ్డంతా కాంగ్రెస్ జెండాల మయం..!**






**మిర్యాలగూడ నవంబర్ 09 (మనం న్యూస్) :** ప్రస్తుతం మిర్యాలగూడ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్‌గా కొనసాగుతున్న బత్తుల లక్ష్మారెడ్డి మిర్యాలగూడ అసెంబ్లీ స్థానం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా గురువారం నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. మండలంలోని తుంగపాడు గ్రామంలో ఆ గ్రామ దళిత మహిళ సర్పంచ్ మచ్చ నాసమ్మ, ఆమె సలహా దారుడు మచ్చ వెంకన్న చేతుల మీదుగా నామినేషన్ పత్రాలను స్వీకరించి అక్కడి నుంచే సుమారు ఆరు కిలోమీటర్లు పార్టీ శ్రేణులతో పాటు స్వచ్ఛందంగా కదలి వచ్చిన ప్రజలతో కలిసి పాదయాత్ర ర్యాలీగా రిటర్నింగ్ ఆఫీస్ వద్దకు చేరుకొని నామినేషన్ దాఖలు చేశారు. తుంగపాడు నుంచి మిర్యాలగూడ ఆర్వో ఆఫీస్ వరకు పార్టీ శ్రేణులు ప్రజలతో ప్రధాన రోడ్డంతా కిక్కిరిసిపోయింది. కాంగ్రెస్ జెండాలతో పట్టణమంతా హస్త మయమైంది. అసెంబ్లీ స్థానం నుంచి బరిలోకి నిలిచిన బత్తుల లక్ష్మారెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ప్రజలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున మద్దతుగా తరలిరావడంపై పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం కనబడింది.

## సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థిగా రంగారెడ్డి నామినేషన్ దాఖలు..!




**మిర్యాలగూడ నవంబర్ 09 (మనం న్యూస్):**మిర్యాలగూడ అసెంబ్లీ స్థానం నుంచి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా కొనసాగుతున్న జూలకంటి రంగారెడ్డి గురువారం ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అదే విధంగా రంగారెడ్డి నేడు భారీ ర్యాలీ తో మరో సెట్ నామినేషన్ దాఖలు చేస్తారని సీపీఎం పార్టీ శ్రేణులు తెలిపాయి.

## సమరభేరికి సిద్ధమైన జానా తనయుడు





**నాగార్జునసాగర్ 10 నవంబర్ మనం న్యూస్:** నాగార్జునసాగర్ నుండి నాగార్జునసాగర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేయుటకు బయలుదే రుతూ తల్లిదండ్రుల దగ్గర దీవెనలు పొంది, నిడమా నూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం నిర్వహించిన ర్యాలీలో జనం స్వచ్ఛందంగా తరలివచ్చి జయవీరునికి నీరాజనం పలకడం జరిగింది. భారీ ర్యాలి తో ఇతరులకు డిపాజిట్లు గల్లంతు అనే విధంగా జనం తరలివచ్చి నాగార్జున సాగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గౌరవ శ్రీ జయవీర్ కుందూరుని ఆశీర్వదించిన నాగార్జున సాగర్ ప్రజలు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఓటు అవగాహన సదస్సు

**- నేటి యువతే రేపటి దేశ ఉజ్వల భవిష్యత్...**

**-అవినీతి లీడర్లకు ఓటుతో బుద్ధి చెప్పాలి...**

**- పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్**



**భువనగిరి, నవంబర్ 9 (మనం న్యూస్):** ఓటుకు నోటు బొంద పెట్టాలి నిజాయితీ గల లీడర్ ని ఎన్నుకోవాలని ఓటు అవగాహన సదస్సు బీసీ సంఘం రాష్ట్ర నాయకులు తుమ్మేటి మహేష్ అధ్యక్షతన గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఓటు అనే ఆయుధం తోటి అవినీతి నాయకులను బొంద పెట్టాలన్నారు. పదవి అడ్డుపెట్టుకుని అవినీతి చేసే లీడర్లను బొంద పెట్టాలని, విద్యార్థులు, రైతులు, కార్మిక కర్షకల కోసం పనిచేసే సమర్థమైన నాయకత్వం ఎన్నుకోవాలన్నారు. ఓట్లకు వచ్చినప్పుడు పెళ్ళాం పిల్లల్ని తిప్పుతారు, ఓటర్ల కోసం, అభివృద్ధి కోసం ఏనాడు అన్న తిప్పారా అని ప్రశ్నించారు. పథకం పెట్టు పైసలు కొట్టు అనే లీడర్లను తన్ని వెలగొట్టాలన్నారు. నిరుద్యోగులు, రైతులు చనిపోతే రాని నాయకులు ఓట్ల కోసం బిచ్చపు అవతారం ఎత్తుతారు. విద్యా, వైద్యం, ఉపాధి, సమన్యాయం కోసం పనిచేసే సమర్థమైనటువంటి లీడర్లను ఎన్నుకోవాలి అన్నారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండెబోయిన శంకర్, బాలాజీ నాయక్, ప్రిన్సిపల్ వెంకట్ రాజ్, వాసుదేవ్, మౌనిక, శ్రీజ, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## పులిమామిడి చెక్ పోస్ట్ తనిఖీ చేసిన జిల్లా ఎస్.పి కె అపూర్వ రావు



**హాలియానవంబర్ 9 (మనం న్యూస్):** ఎన్నికల నిర్వహణలో చెక్ పోస్ట్‌ల వద్ద తనిఖీలు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శాసన సభ ఎన్నికల నేపథ్యంలో పులి మామిడి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును తనిఖీ చేసి వాహనాల ను పోలీస్ టీమ్ ఏ విధంగా తనిఖీ లు చేస్తున్నారు పరిశీలించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున సిబ్బంది అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. చెక్ పోస్టుల వద్ద తనిఖీలు నిర్వహించే సమయంలో వీడియో సర్వేలెన్సు టీం అధికారులు తనిఖీలను వీడియో రికార్డింగ్ చేయాలని, నగదు, మద్యం తదితర ఓటర్లను ప్రలోభ పెట్టే అంశాలు తరలింపు జరగకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు.

## అట్టహాసంగా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య నామినేషన్



**నకిరేకల్, నవంబర్ 09,(మనం న్యూస్):** నకిరేకల్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నామినేషన్ అట్టహాసంగా జరిగింది.ఇష్ట దైవమైన చెర్వుగట్టు లింగన్న ఆశీర్వాదంతో, నకిరేకల్ లో సర్వమత ప్రార్థనలు నిర్వహించారు.నకిరేకల్ లో విజయోత్సవ ర్యాలీని తలపించిన చిరుమర్తి నామినేషన్ కార్యక్రమంలో బాగాంగా వేలాదిగా తరలివచ్చిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు. అనంతరం నకిరేకల్ ఆర్వో ఆఫీసు లో నామినేషన్ దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# రణరంగంగా మారిన ఇబ్రహీంపట్నం

**- నామినేషన్ ప్రక్రియ ర్యాలీలో పాల్గొన్న బీఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**-ఇరువర్గాలపై ఘర్షణ**

**- గాయాల పాలైన నాయకులు- చిదరగొట్టిన పోలీసులు**






**చింతపల్లి నవంబర్ 9 (మనం న్యూస్):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో తీవ్ర ఉదిరిక్తత నెలకొంది. ఇబ్రహీంపట్నంలో టిఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మల్రెడ్డి రంగారెడ్డి గురువారం ఏకాదశి సందర్భంగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద ఇరు వర్గాలకు చెందిన నాయకులు పోటాపోటీగా నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ బీఆర్ఎస్ కార్యకర్తలు జెండాలతో తనదైన శైలిలో ప్రచారం విస్తృతంగా చేస్తున్నారు. దీంతో కొందరు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి వాహనాన్ని ధ్వంసం చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు టిఆర్ఎస్ నాయకుల పై రాళ్లతో విసురుకున్నారు. దీంతో ఇబ్రహీంపట్నంలో ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేసి చదరగొట్టారు. రాచకొండ సిపి చౌహాన్ ఘటన స్థలానికి చేరుకొని 144 సెక్షన్ తీసుకువచ్చి ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరు సహకరించాలని ఆయన సూచించారు. దీంతో టిఆర్ఎస్ కార్యకర్తలకు తీవ్ర గాయాల పాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం హాస్పిటల్ తరలించారు.

8 మనం
Follow : @Manam news
శుక్రవారం నల్లగొండ
10/11/2023
www.manamnews.com
epaper.manamnews.com
నల్లగొండ

## కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డినీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



**మునుగోడు నవంబర్ 09(మనం న్యూస్)** మునుగోడు మండల కేంద్రంలోని బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుండాల మల్లేష్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో చేతివృత్తిదారులు బీసీ కుల వృత్తి దారులు. ఎంబీసీలు మరియు ఎస్సీ ఎస్టీ కులాలవారు అందరూ ఐక్యంగా ఏకమై రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి నాయకత్వంలో బంగారు తెలంగాణ కోసం కృషి చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మునుగోడు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ జిల్లా నాయకులు కడారి శంకర్ పాల్గొన్నారు.

## ఓటు మనదే సీటు మనదే కలుసుంటే రాజ్యాధికారం మనదే పోస్టర్ ఆవిష్కరణ



**మర్రిగూడ,(నవంబర్ 09)మనం న్యూస్:** మర్రిగూడ మండల కేంద్రము అంబేద్కర్ విగ్రహం వద్ద మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో మహానాడు మర్రిగూడెం మండల అధ్యక్షులు నాగిల్ల మారయ్య ఏర్పాటు చేసిన పోస్టర్ ఆవిష్కరణ ఓటు మనదే సీటు మనదే కలిసుంటే రాజ్యాధికారం మనదే , చండూరులో జరగబోయే మునుగోడు నినాదం సమావేశం వాల్పోస్టర్ ఆవిష్కరణ కు అతిథిగా మల్గి యాదయ్య హాజరైయారు.మల్గి యాదయ్య,మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ జిల్లా వెంకటేష్ మాదిగ మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ మునుగోడు ఇంచార్జి ఎంఎస్ఎఫ్ జాతీయ నాయకులు మాట్లాడుతూ మునుగోడు ఎన్నికలలో బహుజన వాదాన్ని వినిపించడానికి పల్లె పల్లెకు మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ పనిచేస్తుందని బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ఆగ్ర పేదల ను ఏకం చేస్తూ ప్రధాన పార్టీలకు దీటుగా గ్రామస్థాయి నుండి మన ఓటు మనమే తీసుకోవాలని నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ నియోజకవర్గ అధ్యక్షులు నరపాక అంజి,మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నెల్లికంటి రాఘవేంద్ర యాదవ్, సురేష్, రాములు, నరసింహ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక





**త్రిపురారం నవంబర్ 9 మనం న్యూస్:** మాజీ ఎంపీపీ ధూళిపాల రామచంద్రయ్య, కంపసాగర్ సర్పంచ్ అడివయ్య, బృందావనపురం సర్పంచ్ భర్త శ్రీనివాస్ రెడ్డి, ఎల్లావుల సైదులు, జొన్నలగడ్డ కృష్ణయ్య, నాగరాజు, తిరుపతయ్య, సాలయ్య కాంగ్రెస్‌లో చేరిక పాల్గొన్నవారు. త్రిపురారం మండల జడ్పీటిసి భారతి భాస్కర్ నాయక్, ఎంపీపీ అనుముల పాండమ్మ,గౌరవ సలహాదారుడు అనుముల శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షులు బుచ్చిరెడ్డి, దాన్ సింగ్ నాయక్, నూకల వెంకట్ రెడ్డి, నూకల ఉపేందర్ రెడ్డి, రంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకుందాం

**- ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి**
**-నిరుద్యోగ యువత దోస పుచ్చుకుంటున్న కేసీఆర్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలి:తీన్మార్ మల్లన్న**
**- ఆలేరులో జన ప్రభంజనం**
**- కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య నామినేషన్**
**-ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా: కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య**








143,144,145

**యాదగిరిగుట్ట ,నవంబర్ 9 (మనం న్యూస్)** పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కాదు అవినీతి ఎక్కువగా జరిగిందిని కెసిఆర్ కు వీడ్కోలు పలకాల్సిన సమయం ఆసన్నమైందని తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ రుణం తీర్చుకునే రోజు వచ్చిందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్యను గెలిపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి. గురువారం ఆలేరులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య నామినేషన్ వేశారు. ఆలేరులో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ పోరాటం నీళ్ల నిధులు నియామకాల కోసమని తెలంగాణ కోసం ఎంతోమంది విద్యార్థులు, ప్రజలు యువకులు అమరులవుతున్నారని చెల్లించిన సోనియా గాంధీ తెలంగాణలో ప్రజల ఆకాంక్ష నెరవేర్చేందుకు అవసరమనుకుంటే ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ నష్టపోయిన తెలంగాణను ఇచ్చారని అప్పట్లో కెసిఆర్ టిఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తానని చెప్పి మోసం చేశాడని అదేవిధంగా ఎన్నో హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చాడని ముఖ్యమంత్రి అయ్యాక హామీలను విస్మరించి ధనార్ధనే దేయంగా పనిచేస్తున్నాడని అన్నారు. లక్ష కోట్లు సంపాదించాలని కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే ఆ డబ్బులు కకిస్తామని అన్నారు తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ఆలేరులో జరిగిన భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా తీర్మాల్ మల్లన్న హాజరైనారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని నేడు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని అన్నారు. ఒక్కొక్కరి తలపై లక్ష్యా 50వేల చొప్పున అప్పు చేశారని అన్నారు. నిరుద్యోగుల ఉసురు పోసుకుంటున్నానని ముఖ్యమంత్రి అయ్యాక పది సంవత్సరాలలో ఎలాంటి నియామకాలు చేపట్టలేదని, గ్రూప్ వన్ గ్రూప్ టూ పరీక్షలు కాఫీ చేసేటట్లు చేసి రద్దు చేయడం జరిగింది దీంతో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు వచ్చిందని యువత ఆలోచించాలని అన్నాడు. కాలేశ్వరం ప్రాజెక్టును రీ డిజైన్ పేరుతో కోట్ల రూపాయలను కొల్లగొట్టారని అన్నారు. బిర్ల ఐలయ్య తనకు మిత్రుడు అని బీర్ల ఐలయ్య గెలుపును ఎవరు ఆపలేరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఆలేరు ప్రజల ప్రజలు దీవిస్తే సేవకుడిగా పనిచేస్తానని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో 10 సంవత్సరా లుగా ప్రస్తుత ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏమీ లేదని అన్నారు. ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య గురువారం ఆలేరు పట్టణంలో నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలేరులోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుండి నామినేషన్ దాఖలు చేసి ఆలేరు నియోజకవర్గం ప్రజలతో భారీ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం సాయిబాబా ఆలయం వద్ద ఏర్పాటుచేసిన ప్రజా దీవెన సభలో పాల్గొన్నారు. ఈ సభకు నియోజకవర్గస్థాయిలో సుమారు 75 వేల మంది హాజరయ్యారు ఈ కార్యక్రమంలో మాజి జిల్లా పరిషత్ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి,చామల కిరణ్ కుమార్ రెడ్డి,తీన్మార్ మల్లన్న,జనగామ ఉపేందర్ రెడ్డి,మిత్రపక్షాల నాయకుడు జిల్లా సిపిఐ అధ్యక్షుడు గోదా శ్రీరాములు తదితరులు ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు..

## అభివృద్ధి సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయి



**యాదగిరిగుట్ట, నవంబర్ 9 (మనం న్యూస్)** ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలను అందిస్తూనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని రాష్ట్రంలో అమలవుతున్నటు వంటి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. యాదగిరిగుట్ట పట్టణం నుండి వారాహి యూత్ సభ్యులు 150 మంది వారాహి యూత్ అధ్యక్షుడు కంసాని శ్రీవారి, ఉపాధ్యక్షుడు కంసాని నర్సింహ, సభ్యులు ప్రశాంత్, శ్రీకాంత్, పాపయ్య, రాజాపేట కాంగ్రెస్ మండల మహిళ అధ్యక్షురాలు, బేగంపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొగులగాని సుధాకర్ గౌడ్. ఆలేరు మండలం కొలనుపాక గ్రామం నుండి 50 మంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుచ్చగారి భిక్షపతి, పల్లెర్ల అంజయ్య, పైసా రమేష్, రాజు, అమర్, ఆత్మకూరు మండలం నుండి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకరి అంజయ్య, దుంపల కిషన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి చేస్తాను... ఆశీర్వదించండి



**- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభ అనిల్ కుమార్ రెడ్డి**

**వలిగొండ, నవంబర్ 9 (మనం న్యూస్):** ఇంటింటికి కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి వలిగొండ మండలం మాందాపురం గ్రామం లో ప్రచారంలో భాగంగా ఓటర్లను ఒక్క అవకాశం ఇవ్వమని ఓటును అభ్యర్థించారు. వారికి గ్రామంలోని మహిళలు మంగళ హారతులతో కోలాటాల నడుమ ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలను ప్రతి ఇంటికి వివరిస్తూ రెండు సార్లు అవకాశం ఇచ్చినా బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఏ అభివృద్ధి చేయలేదని, ఒక్కసారి మీరు అవకాశం ఇస్తే భువనగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. కొత్తగా ఓటుహక్కు పొందిన పది మంది యువకులు కాంగ్రెస్‌లో చేరగా వారికీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని భువనగిరి లో ఎగిరేది కాంగ్రెస్ జెండానేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.